# ఏజెన్సీలో టెన్షన్... టెన్షన్

- అడవుల్లో భారీగా పోలీసు బలగాల మోహరింపు
- మావోయిస్టు అగ్రనేతల కోసం జల్లెడ
- కర్రెగుట్ట చుట్టూ చెక్ పోస్టులు
- మేడారం అడవుల్లో ముమ్మరంగా కూంబింగ్

6




DD9 వార్త

తెలుగు దినపత్రిక

ఆదివారం 22-02-2026





# నేడు దేవాదులకు ముఖ్యమంత్రి

## మంత్రివర్గ ఉపసంఘంతో కీలక సమీక్ష

2

- నీటి సామర్థ్యం - విద్యుత్ వినియోగంపై చర్చ
- హెలిప్యాడ్, భద్రతా ఏర్పాట్లపై అధికారుల దృష్టి
- ప్రాజెక్టు వద్దే జిల్లా యంత్రాంగం మకాం
- ఏజెన్సీ ప్రాంతంలో సీఎం పర్యటనకు ప్రాధాన్యం

**ఏటూరునాగారం క్రైమ్,ఫిబ్రవరి 21 (డీడీ9 వార్త):** ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలో గోదావరి నదిపై నిర్మితమైన దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు సందర్శించనున్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రివర్గ ఉపసంఘం కూడా పాల్గొననున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. సీఎం కార్యాలయం నుంచి వచ్చిన సమాచారంతో అధికారులు ఏర్పాట్లను వేగవంతం చేశారు. ప్రాజెక్టు ప్రాంతంలో హెలిప్యాడ్ పరిశీలన, పారిశుద్ధ్య పనులు, భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు అధికారులు అక్కడే మకాం వేసి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## పోలీస్ క్రీడల ముగింపు ఉత్సవం

# క్రీడాస్ఫూర్తికి నీరాజనం



- ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఏటీజీ వీసీ,ఎండీ డా. ఎ. సోనీబాలదేవి
- క్రీడా స్ఫూర్తికి నిదర్శనం: సీపీ డాక్టర్ ఎం.రమేష్
- 33 జిల్లాల నుండి 2,532 మంది క్రీడాకారులు..

9




# నవమాసాల ఆశ... నిమిషాల్లోనే ముగిసింది

## వైద్యం వికటించి ఆరు నెలల శిశువు మృతి

- సన్ సిటీ లోని క్రియాన్స్ హాస్పిటల్ లో ఘటన
- ఒడిలో ఆడిన బాబు కాసేపటికి విగతజీవిగ మారాడు
- ఆగిపోయిన ఆ పసినవ్వు... ముగిసిపోయిన ఆశలు
- జ్వరంతో ఆసుపత్రికి వెళ్లి ... తిరిగిరాని లోకాల్లోకి చిన్నారి

2

ఇద్దరు ఆడపిల్లలతో జీవనం సాగిస్తున్న ఆ కుటుంబంలో ఒక మగబిడ్డ పుట్టాలని తల్లిదండ్రుల కోరిక రోజు రోజుకు పెరుగుతూ వచ్చింది. దేవుడెవడైనా సరే తమ కోరిక తీర్చాలని మొక్కని దేవాలయం లేదు, తిరగని గుడి లేదు.



# నేడు దేవాదులకు ముఖ్యమంత్రి

**ప్రాజెక్టు సామర్థ్యంపై సమీక్ష**

గోదావరి జలాలను ఎత్తిపోతల ద్వారా రాష్ట్రంలోని పలు ఎండబడ్డ ప్రాంతాలకు చేరవేయాలనే లక్ష్యంతో నిర్మించిన దేవాదుల ప్రాజెక్టు నిర్మాణానికి ఎన్నో సంవత్సరాలు కావస్తోంది. అయితే పూర్తి స్థాయిలో వినియోగం జరగాలంటే మరిన్ని సాంకేతిక మెరుగుదలలు అవసరమని ఇంజినీరింగ్ వర్గాలు సూచిస్తున్నా యి. గతంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులతో కలిసి ప్రాజెక్టును పరిశీలించిన విషయం తెలిసిందే. అనంతరం ఈ అంశం అసెంబ్లీలో కూడా చర్చకు వచ్చింది. ప్రాజెక్టు నీటి సామర్థ్యం, పంపింగ్ వ్యవస్థ, ఫిల్ట్రేషన్, విద్యు త్ వినియోగం వంటి అంశాలపై మంత్రివర్గ ఉప సంఘం పలు సూచనలు చేసినట్లు తెలుస్తోంది.

**విద్యుత్ వినియోగం–నీటి పంపిణీపై చర్చ**

గోదావరి నీటిని శుద్ధి చేసి ఎత్తిపోతల ద్వారా వివిధ జిల్లాలకు తరలించే ప్రక్రియలో విద్యుత్ వినియోగం అధికంగా ఉండటంతో, సమర్థవం తమైన నిర్వహణపై సీఎం స్థాయిలో సమీక్ష జరగనుంది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తే వ్యవసాయానికి తోడ్పాటుతో పాటు తాగునీటి సమస్యలు కూడా కొంతవరకు పరిష్కా రమవుతాయని అధికారులు భావిస్తున్నారు.

**జిల్లా యంత్రాంగం అప్రమత్తం**

సీఎం పర్యటన నేపథ్యంలో అదనపు కలెక్టర్, జిల్లా పోలీసు అధికారులు, ఇరిగేషన్ శాఖ సిబ్బంది ప్రాజెక్టు వద్దే మకాం వేసి ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేయడంతో పాటు, హెలిప్యాడ్ నుంచి ప్రాజెక్టు ప్రాంతం వరకు రహదారులను సరిచేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతమైన ఏటూరునాగారంలో ముఖ్యమంత్రి పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడడంతో స్థానిక ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ప్రాజెక్టు పనుల వేగవంతం, నీటి సరఫరా అంశాలపై సీఎం కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

# నవమాసాల ఆశ నిమిషాల్లోనే ముగిసింది


- **తల్లిదండ్రుల కలలు… క్షణాల్లోనే కరిగిపోయాయి**
- **కాలం చెల్లిన మందుల ఇవ్వడమే వల్లే ప్రాణం పోయింది**
- **కుటుంబ సభ్యులు ఆవేదన**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
**డిడి9వార్త(ఫిబ్రవరి21)**

చివరకు ఆ ప్రార్థనలకు ఫలితంగా పుట్టిన ఆ పసిబాబు కుటుంబానికి వరప్రసాదంగా మారాడు. రాజేంద్రనగర్ పరిధిలో బండ్లగూడ జాగీర్ లో నివసిస్తున్న విష్ణు వర్ధన్,అశ్విని లకు మగబిడ్డ జన్మించడంతో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. "కొడుకు పుట్టాడు… వారసుడు వచ్చాడు… తమ్ముడు పుట్టాడు" అనే సంతోషంతో ఇంటి అంతా ఉత్సాహం నిండిపోయింది. ఇద్దరు అక్కలకు తమ్ముడు పుట్టాడనే వార్త మరింత ఆనందాన్ని తెచ్చింది. తల్లిదండ్రుల ఆశలు, అక్కల ముద్దులు… ఆ చిన్నారి చుట్టూ ప్రేమగా అలుము కున్నాయి ఆరు నెలలు నిండాయి. ఇంతలో చిన్నారికి జ్వరం రావడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి తీసుకెళ్లారు. "జ్వరమే కదా… తగ్గిపోతుంది" అనే ఆశతో పాటు, వైద్యులపై నమ్మకంతో ఆ తల్లి తన బిడ్డను డాక్టర్ చేతిలో పెట్టి బయటకు వచ్చింది. కొద్దిసేపు దూరంగా ఉన్నా తట్టుకోలేని ఆ పేగు బంధం, బిడ్డ బయటకు రావడం ఆలస్యం అవు తుండడంతో మరింత ఆందోళన చెందింది. అయితే కొద్దిసేపటికే ఆ చిన్నారి విగతజీవిగా మారాడనే వార్త ఆ తల్లిని కుదిపేసింది. మొదట నమ్మలేకపోయిన ఆ తల్లి, తర్వాత బిడ్డను చూసి ఆర్తనాదం చేయడం అక్కడున్న వారిని కదిలిం చింది. నవమాసాలు మోసిన బిడ్డను కోల్పోయిన తల్లి రోదనలు హృదయ విదారకంగా మారాయి. జ్వరం తగ్గి తిరిగి ఒడిలోకి వస్తాడని ఎదురుచూసిన ఆ తల్లికి, నిశ్శబ్దంగా మారిన బిడ్డ జ్ఞాపకమే మిగిలింది. ఒక్క క్షణంలో ఆ కుటుంబం ఆనందం ఆవేదనగా మారింది. చిన్నారి మృతి ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. వైద్యం వికటించి 6 నెలల శిశువు మృతి చెందిన తీవ్ర



విషాద ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే చేవెళ్ల నుండి కొన్ని ఏండ్లక్రితం సర్కిల్ పరిధి బండ్లగూడా జాగీర్ వికాస్ నగర్ కాలనిలో కుటుంబ సభ్యులతో కలసి విష్ణువర్ధన్ రెడ్డి భార్య అశ్విని రెడ్డి.ఇద్దరు కూతుర్లు 6 నెలల బాబు నివాసం ఉంటున్నారు.తన ఆరు నెలల బాబుకు జ్వరం రావడంతో తల్లిదండ్రు లు సన్ సిటీ లోని క్రియాన్స్ ఆస్పత్రికి తీసుకె ళ్ళారు.బాబుని పరిశీలించిన ఆసుపత్రి వైద్యులు, కాలం చెల్లిన మందు ఇవ్వడంతో కొద్దిసేపటికే పరిస్థితి విషమించి ఒళ్ళంతా దద్దులు వచ్చి తమ



ముద్దుల బాబు మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు.జ్వరం వచ్చిందని వైద్యం కోసం వస్తే తమ బాబుని తిరిగి రాని లోకాలకు పంపించారని కన్నీరు మున్నీరుగా రోదించారు.ఈ ఘటన అక్కడున్న వారిని స్థానికులను కలచివేసింది.ఈ ఆసుపత్రిని మళ్ళీ తెరవకుండా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుని తమ బాబు మృతికి కరమైన ఆస్పత్రి యాజమాన్యం క్రిమినల్ కేసు నమోదు చేసి జైలుకు పంపి తమకు న్యాయం చేయాలని పోలీసులను వేడుకు న్నారు.పోస్ట్ మార్టం రిపోర్ట్ వస్తేనే బాబు మృతికి సంబంధించిన అన్ని బయటికి వస్తాయని,ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# మొక్కజొన్న రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ తక్షణ మే ఆదుకోవాలి

- **బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**
- **కేశంపేటమండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ధర్నా**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(ఫిబ్రవరి21):::**

నాలుగు నెలలుగా మొక్కజొన్న రైతుల చెమటోడ్చిన శ్రమకు గానూ రావాల్సిన డబ్బులు ఖాతాల్లో జమ చేయకుండా,రైతుబంధు నిధుల విషయంలో "ఇప్పుడు అప్పుడు" అంటూ కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక, నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపుమేరకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో కేశంపేట మండలం కేంద్రంలో స్థానిక బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ రైతుల కష్టాన్ని లెక్కచేయని ఈ ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న రైతుల పెండింగ్ చెల్లింపులు విడుదల చేయాలని, రైతుబంధు నిధులను తక్షణమే జమ చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు. రైతులసమస్యలనుపరిష్కరించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం నైతిక బాధ్యత తీసుకోవాలని హెచ్చరించారు.అదే విదంగా రైతు వ్యతిరేక నిర్ణయాలు వెంటనే ఉపసంహరించాలి! రైతుల డబ్బులు వెంటనే విడుదల చేయాలి! లేదంటే బీఆర్ఎస్ పార్టీ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు,బీఆర్ఎస్,ప్రేమ్ కుమార్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# పల్లె నుంచి పట్నం దాకా బీసీలదే సత్తా

- **62 శాతం మున్సిపల్ పీఠాలు బీసీల కైవసం**
- **బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**

**డీ డీ 9 వార్త, భూపాలపల్లి :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక రాజకీయ సునామీ కొనసాగుతోందని, పల్లెల్లోనే కాకుండా పట్టణాల్లోనూ బీసీలు తమ రాజకీయ సత్తా చాటారని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో బీసీలకు ఏకంగా 62 శాతం పదవులు దక్కడం బీసీల సుదీర్ఘ పోరాట ఫలితమేనని ఆయన అభివర్ణించారు. పంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచులుగా 53 శాతం మంది బీసీలు ఎన్నిక కాగా, మున్సిపల్ ఎన్నికల్లో ఆ సంఖ్య 61 శాతానికి పెరగడం బీసీలలో పెరుగుతున్న రాజకీయ చైతన్యానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35 మున్సిపాలిటీల్లో రిజర్వేషన్ల ద్వారా, మరో 31 జనరల్ స్థానాల్లోనూ బీసీలు చైర్మన్లుగా గెలుపొందడం చారిత్రాత్మక విజయమన్నారు. మొత్తం 66 మంది బీసీలు చైర్మన్ పీఠాలను అలంకరించారని, ఇందులో కాంగ్రెస్ నుండి 52 మంది, బీఆర్ఎస్ నుండి 11 మంది, బీజేపీ నుండి ఒకరు, ఇతరులు ఇద్దరు ఉన్నారని మహేందర్ గౌడ్ వివరించారు. బీసీలకు వారి జనాభా దామాషా ప్రకారం అవకాశాలు కల్పించిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు మహేందర్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. నిజామాబాద్ మేయర్ వంటి జనరల్ స్థానంలో బీసీ మహిళకు అవకాశం కల్పించిన టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్




పై ఆయన ప్రశంసల వర్షం కురిపించారు. సీఎం రేవంత్ రెడ్డి తన సొంత జిల్లాలో 18 మున్సిపల్ పీఠాలకు గాను 16 స్థానాలను బీసీలకే కేటాయించడం హర్షనీయమన్నారు. అయితే ఖమ్మం జిల్లాలో మాత్రం మంత్రులు బీసీ రిజర్వేషన్ ఉన్న ఇల్లందు మినహా మిగిలిన అన్నిచోట్ల ఆధిపత్య అగ్రకులాలకే పెద్దపీట వేయడం అత్యంత బాధాకరమని విమర్శించారు. తాము ఎన్నడూ ఓసీలను కించపరచలేదని, కేవలం బీసీల వాటాను మాత్రమే డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. జనరల్ స్థానాలు అంటే అది కేవలం రెడ్డి, రావులకు రిజర్వ్ చేసిన స్థానాలు కావని, అందులో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కూడా సమాన హక్కు ఉంటుందని మహేందర్ గౌడ్ ఉద్ఘాటించారు. ఎన్నిసార్లు ఎన్నికలు నిర్వహించిన, 42 శాతం రిజర్వేషన్లను సాధించేవరకు పోరాటం ఆగదని మహేందర్ గౌడ్ స్పష్టం చేశారు. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో మాదిరిగానే..త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ బీసీలంతా పార్టీలకతీతంగా ఏకమై..బీసీల ఓటు..బీసీలకు వేసుకుని.. సోదర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను కలుపుకొని ఎంపీపీ, జడ్పీ చైర్మన్ స్థానాలను 90 శాతం కైవసం చేసుకొని, బీసీల రాజ్యాధికారానికి పునాదులు వేయాలని మహేందర్ గౌడ్ బీసీ సమాజానికి పిలుపునిచ్చారు.

# యువత వ్యాపారరంగంలో వృద్ధి చెందాలి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(ఫిబ్రవరి21):::**

షాద్‌నగర్ పట్టణంలోని కేశంపేట రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ బాలాజీ సిమెంట్ అండ్ స్టీల్ షాప్ ను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యాపార రంగంలో ముందుకు వచ్చి స్వయం ఉపాధి సాధించి, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. వ్యాపారంలో నిబద్ధత, నాణ్యత, నమ్మకం ఉంటే తప్పకుండా విజయాలు సాధించవచ్చని సూచించారు. శ్రీ బాలాజీ సిమెంట్ అండ్ స్టీల్ షాప్ యజమానులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం రోజురోజుకూ అభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, అనిత రఘునాథ్, మాజీ సర్పంచ్ రంగయ్య గౌడ్, నాయకులు రవి యాదవ్, అశోక్, అంబాదాస్ తదితరులు పాల్గొన్నారు.







# గంగానగర్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 22:**


గంగానగర్ ప్రాంతంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల హరీష్ రెడ్డి ఉదారంగా విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వ్యాల హరీష్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధి ప్రతి భక్తుడి బాధ్యత అని, ధార్మిక కార్యక్రమాలు సమాజానికి ఆధ్యాత్మిక చైతన్యం కలిగిస్తాయని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ జి బి కే స్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోలాడి శ్రీనివాసరావు, పరశురాములు, భయపు రాజిరెడ్డి, రమేష్, కాసర్ల సురేష్, అడ్డగట్ల గోపి, నడిపెల్లి సాయి, కటకనేని శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు., ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ల్యాండ్ మాఫియా చేతిలో సర్వే డిపార్ట్మెంట్

- **ల్యాండ్ సర్వే డిపార్ట్మెంట్ ఉద్యోగుల నిర్వాహకం వల్ల**
- **ఇబ్బందులకు గురి అవుతున్న రైతాంగం,**
- **సిపిఐ జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ల్యాండ్ సర్వే అధికారులు రైతులకు సంబంధించిన సరిహద్దుల సమస్యల విషయములో సంప్రదించగా వారు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు, ఒకే భూమిని అదే అధికారులు కొలిసిన ప్రతిసారి ఎకరాలకు ఎకరాలు హద్దులు జరగడమే ఇందుకు నిదర్శనం అన్నారు, దీనికి కారణం వారంతా ల్యాండ్ మాఫియా చేతుల్లో కీలుబొమ్మలుగా మారడమే అన్నారు, ఉదాహరణకు తీసుకుంటే వెంకటాపూర్ మండల్ లింగాపూర్ శివారులో జరుగుతున్న తతంగమే ఇందుకు నిదర్శనం అన్నారు, ఆ ప్రాంతంలో దాదాపుగా 20 సంవత్సరముల క్రితం జరిగిన సర్వేలో పాల్గొన్న అధికారులు, ఇప్పుడు అదే హద్దులను మార్చడం అంటే కారణం ఏమిటి అన్నారు, మీరు చేస్తున్న నిర్వాకం వల్ల రైతాంగమంతా ఆందోళన గురవుతూ, ఘర్షణ వాతావరణం కూడా జరుగుతున్నవి అన్నారు,ఇదంతా రెవెన్యూ అధికారులు చూస్తూ కూడా సరి చేయకుండా ఉదాసీనంగా ఉండడానికి గల కారణం ఏమిటి,,30 40 సంవత్సరాలుగా పట్టా భూములలో సాగులో ఉన్న రైతులను ఆ భూముల నుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నవి, దాని మతలవేమిటో అర్థం కావడం లేదు అన్నారు,కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో గారు, తాసిల్దారు వెంటనే స్పందించి ఘర్షణ వాతావరనానికి తావు లేకుండా, సరిహద్దులను నిర్ణయించాలని ఈ సందర్భంగా తెలిపారు, దానితోపాటు లక్ష్మీదేవి పేట గ్రామంలో సైతం సాగు బూములకున్న రహదారులను సైతం కబ్జాదారులు ఆక్రమించుకుంటే,వాటి హద్దులు సరి చేయడానికి కూడా అధికారులు కృషి చేయకపోగా ఆక్రమణదారులకు వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసం అన్నారు. కనుక పై అధికారులు అందరూ సరిహద్దుల సమస్యలను సామూహికంగా నిర్వహించి పరిష్కరించాలని కోరారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి సూచనల మేరకు,

తేది: 22.02.2025 ఆదివారం ఉదయం 11:00 గంటలకు కన్నాయిగూడెం మండలం దేవాదుల ప్రాజెక్టు పర్యటనకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నారని బీసీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్ తెలిపారు. ములుగు జిల్లాలోని ఓబీసీ విభాగ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, జిల్లా ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అందరూ హాజరై రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ఆహ్వానం పలికి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డి దేవాదుల పర్యటనను విజయవంతం చేయాలి

- **మహిళా విభాగం ములుగు జిల్లా అధ్యక్షురాలు నాగమణి**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

తేది: 22.02.2025 ఆదివారం ఉదయం 11:00 గంటలకు కన్నాయిగూడెం మండలం దేవాదుల ప్రాజెక్టు పర్యటనకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నారు. కావున ములుగు జిల్లాలోని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ మహిళా నాయకులు అందరూ బతుకమ్మ చీరలు కట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ఆహ్వానం పలికి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.





## విద్యాహక్కు చట్టం పై అవగాహన కలిగించిన న్యాయ సేవ అధికార సంస్థ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యర్యంలో వెంకటాపూర్ మండలం రామాంజపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిది గా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ గారు పాల్గొని మాట్లాడుతూ,ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కలిగివుండాలని ,విద్య హక్కు చట్టం గురించి, బాల కార్మికుల చట్టం గురించి, ర్యాగింగ్ చట్టం గురించి,బాల్యవివాహ చట్టం గురించి,మోటార్ వెహికల్ చట్టం గురించి వివరించారు.అలాగే ఉచిత న్యాయం ఎలా పొందాలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్,ప్రధానోపాధ్యాయురాలు పి. శ్రీ గోదాదేవి, ఉపాధ్యాయులు బానోత్ సమ్మయ్య,జె. రాధ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పై ప్రకాష్ ఫోకస్

- **ఇచ్చిన మాట నిలుపుకుంటున్న కౌన్సిలర్**
- **19వ వార్డులో పిచ్చి మొక్కలు, చెత్త తొలగింపు**
- **హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**







**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లాలో నూతనంగా ఏర్పడ్డ ములుగు మున్సిపాలిటీలో 19వ వార్డు నుండి గెలుపొందిన పవుడాల ఓం ప్రకాష్ ప్రజలకు ఇచ్చిన మాటను నిలుపుకుంటున్నారు. 19వ వార్డులో కనీసం నడవడానికి దారి లేని పరిస్థితి ఉండగా, దారిలో ఉన్న పిచ్చి మొక్కలను, చెత్తాచెదారాన్ని తొలగించారు. రామాలయం నుండి వీవర్స్ కాలనీ ఫంక్షన్ హాల్ ఎదురు వరకు చర్యలు చేపట్టారు. ఎంతో నిబద్ధతతో తన వార్డు ప్రజలకు సేవ చేయాలని పోటీలో నిలువగా ఆయనను వార్డు ప్రజలు గెలిపించారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు సౌకర్యాలు కల్పించేందుకు ఆయన కంకణబద్ధులయ్యారు. రానున్న రోజుల్లో ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తానని ప్రకాష్ డిడి నైన్ వార్తతో పేర్కొన్నారు.

# నూతన సర్పంచుల శిక్షణ తరగతులు పూర్తి

**జనగామ ఫిబ్రవరి 21( డిడి 9 వార్త )**

జనగామ జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం నిర్వహించిన శిక్షణ తరగతులు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పరిపాలన, నిధుల సమర్థ వినియోగం, ప్రభుత్వ పథకాల అమలు, పారదర్శకత మరియు ప్రజలకు మెరుగైన సేవలందించే విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. శిక్షణ ముగింపు సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సర్పంచులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం సర్పంచులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పారదర్శక పాలన అందించాలని సూచించారు.

శిక్షణ ద్వారా పరిపాలనా అంశాలపై స్పష్టత వచ్చిందని, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేసి గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని సర్పంచులు తెలిపారు.ఇ



కార్యక్రమంలో సంబంధిత అధికారులు నూతన సర్పంచ్ లు పాల్గొన్నారు

# గృహహీనులకు గృహభరోసా కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం

**జనగామ ఫిబ్రవరి 21 (డిడి 9 వార్త )**

పేదల సొంత ఇంటి కళను సాకారం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు తెలిపారు.

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి లో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కుటుంబ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. అనంతరం ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు.

అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలోనే నిరుపేద ప్రజల సొంత ఇంటి కల వాస్తవ రూపం దాలుస్తున్నాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్ల రూపాయలతో 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. అందులో భాగంగానే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మొదటి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని, కొన్ని నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహప్రవేశం జరుగుతుండగా మరికొన్ని వివిధ నిర్మాణ దశల్లో ఉన్నట్లు తెలిపారు. 85శాతం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం మొదటి స్థానంలో ఉందని వెల్లడించారు. నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మరొక 3,500 ఇందిరమ్మ ఇల్లు రాబోతున్నాయని తెలిపారు. ఈసారి ప్రభుత్వం లబ్ధిదారులకు కొన్ని వెసులుబాటులు కల్పించిందని అందులో అనుమతులు రాకముందే బేస్మెట్ కట్టుకున్న వాళ్లకు, గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి బేస్మెట్ వరకే నిర్మాణం చేసుకున్న వారికీ సైతం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు అందుకు సంబంధించిన జీవో నెంబర్ 96ను కూడా నిన్ననే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని వెల్లడించారు. గతంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయి బేస్మెట్ లెవల్ కట్టుకున్న వారికీ 4లక్షలు, రూఫ్ లెవల్ నిర్మాణం అయిన ఇంటికి 3లక్షల ఆర్థిక సహాయం అందించే విధంగా వెసులుబాటు కల్పించిందని తెలిపారు. రానున్న మూడేళ్లలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# తెలుగు భాషను పరిరక్షించుకోవాలి

- మాతృభాష కన్నతల్లితో సమానం
- తెలుగు భాషా పండితులు హమీద్



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

తెలుగు భాష పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, తెలుగు భాషా పండితులు, రామప్ప సాహితీ సమితి అధ్యక్షులు అమిత్ పాష తెలిపారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ, మాతృభాష కన్నతల్లితో సమానమని అన్నారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు తెలుగును బోధించేందుకు ఉపాధ్యాయుల నియమించాలని ఆయన కోరారు.



# రామప్పని సందర్శించిన ఆర్టిఐ కమిషనర్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ప్రపంచ ప్రసిద్ధి పొంది యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని ఆర్టిఐ కమిషనర్ శ్రీనివాసరావు శనివారం సందర్శించారు. ఆలయ పూజారులు ఆయనను స్వాగతించి ప్రత్యేక పూజలు జరిపి తీర్థప్రసాదాలు అందజేశారు. రామప్ప దేవాలయం గైడ్ విజయ్ దేవాలయంలోని శిల్ప కళా సంపదను, ఆలయ చరిత్రను వివరించారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మీడియా ప్రతినిధులు

**చింతకాని,ఫిబ్రవరి21,(డీడీ9 వార్త):**

ఖమ్మం ఏసిపిసాంబరాజు,కోమల దంపతుల కుమార్తెస్వప్న ఖమ్మం సప్తపది ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలో విశ్రాంత ఉపాధ్యాయులు అంబటి శాంతయ్య,సీనియర్ పాత్రికేయులు వార్త రిపోర్టర్ గార్లపాటి రమేష్,సీనియర్ పాత్రికేయులు నన్నక అప్పారావు, సీకే న్యూస్ రిపోర్టర్ గుడిద పిచ్చయ్య, మెట్రో ఉదయం రిపోర్టర్ గంటేలతిరుపతా చారి లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# మహిళల ఆర్థిక వృద్ధితోనే దేశ ప్రగతి – మంత్రి సీతక్క పిలుపు

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే మహిళా సాధికారత
- కేంద్ర మంత్రులను ఆకట్టుకున్న మంత్రి సీతక్క ప్రసంగం
- సీతక్క ప్రసంగాన్ని అభినందించిన శివరాజ్ సింగ్ చౌహాన్
- సీతక్క స్వరంలో మహిళా సాధికరత ప్రతిధ్వనించిందని కితాబిచ్చిన పెమ్మసాని
- తెలంగాణ మోడల్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్న వక్తలు




**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మహిళా సాధికారతే దేశ ప్రగతికి పునాది అని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబనకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని ఆమె పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ కాకతీయలో జాతీయ ఆర్థిక సాక్షరత సదస్సు, 25వ కేంద్ర స్థాయి సమన్వయ కమిటీ సమావేశం శనివారం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, బ్యాంకింగ్ సంస్థల ప్రతినిధులు, అన్ని రాష్ట్రాల ప్రతినిధులు, అభివృద్ధి భాగస్వాములు, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, సెర్ఫ్ సీఈఓ దివ్యాదేవరాజాన్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సదస్సులో మంత్రి సీతక్క చేసిన ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనల ఆధారంగా మహిళల అభివృద్ధినే సమాజ అభివృద్ధిగా భావిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. దేశంలో యంగెస్ట్ స్టేట్ అయిన తెలంగాణ సగటున 12.9 శాతం వార్షిక వృద్ధి రేటుతో వేగంగా అభివృద్ధి చెందుతోందని, పేదరికాన్ని తగ్గించడంలో నీతి ఆయోగ్ ప్రశంసలు అందుకుందని గుర్తు చేశారు. తెలంగాణ విజయాలకు ప్రధాన కారణం గ్రామీణ మహిళలను ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములుగా మార్చడమేనని ఆమె స్పష్టం చేశారు.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలను స్వయం ఉపాధి నుంచి సంపద సృష్టి దిశగా తీసుకెళ్తున్నామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 46.68 లక్షల మహిళలు 4.37 లక్షల స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదుగుతున్నారని పేర్కొన్నారు. గత రెండేళ్లలో రూ. 35,435 కోట్ల బ్యాంకింగ్ రుణాలు మంజూరు చేయించి ఆర్థికంగా ఎదిగేలా కృషి చేస్తున్నామన్నారు.

ఎస్ హెచ్ జి ల ఎన్‌పీఏ కేవలం 1.40 శాతమేనని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళా సంఘాలకు రూ. 1,121 కోట్ల వడ్డీ సబ్సిడీ మాఫీ చేసినట్టు పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కింద 2.05 లక్షల సూక్ష్మ వ్యాపారాలు స్థాపించడం ద్వారా రూ. 3,612 కోట్ల ఆర్థిక కార్యకలాపాలు సృష్టించామని వెల్లడించారు. మహిళా సభ్యులకు రుణ భీమా, ప్రమాద భీమా వంటి రక్షణా పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

ప్రపంచంలోనే అతి పెద్ద ఆదివాసీ జాతర సమ్మక్క సారాలమ్మ జాతర సందర్భంగా మహిళా సంఘాలకు ప్రభుత్వం ఆర్థిక చేయుత నివ్వగా వారు రూ. 3.5 కోట్ల లాభాలు ఆర్జించడం మహిళల సామర్థ్యానికి నిదర్శనమని అన్నారు. మండల మహిళా సమాఖ్యల ద్వారా బస్సులు కొనుగోలు చేసి టీ జి ఎస్ ఆర్ టి సి కు లీజుకు ఇవ్వడం, కమ్యూనిటీ క్యాంటీన్లు, సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా మహిళలకు స్థిర ఆదాయం కల్పిస్తున్నామని వివరించారు.

దేశ జీడీపీలో మహిళల భాగస్వామ్యం కేవలం 18 శాతమే ఉండగా, అభివృద్ధి చెందిన దేశాల్లో అది 40 శాతానికి చేరుకుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ అంతరాన్ని తగ్గించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, బ్యాంకర్లు, అభివృద్ధి భాగస్వాములు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మహిళల వృద్ధితోనే దేశ ఆర్థిక వేగం పుంజుకుంటుందని ఆమె స్పష్టం చేశారు.

కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్ పతి దీదీ కార్యక్రమం ద్వారా మహిళలను ఆర్థికంగా బలపరుస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కోట్లాది మహిళలు స్వయం సహాయక సంఘాలల ద్వారా బ్యాంకింగ్ వ్యవస్థలో భాగస్వాములయ్యారని, తదుపరి లక్ష్యం మరింత విస్తరణేనని చెప్పారు. బ్యాంకర్లు కేవలం రుణదాతలుగా కాకుండా భాగస్వాములుగా మారాలని సూచించారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో ఏలాంటి రాజకీయాలకు తావు ఉండదని స్పష్టం చేశారు. మహిళల అభివృద్ధి విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేయాలని మంత్రి సీతక్క ప్రసంగించడం అభినందనీయమన్నారు. ఢిల్లీ, హైదరాబాద్ కలిసి పని చేయాలని, తెలంగాణతో ఎటువంటి వివక్ష ఉండదు అని హామీ ఇచ్చారు. రాష్ట్ర కేంద్ర సహకారం భారత పురోగతికి అవసరమని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి కోసం రాజకీయాలు పక్కనపెట్టి తెలంగాణ ప్రభుత్వం కలిసి వస్తుందని, అందుకు తెలంగాణ సీఎంకు, మంత్రి సీతక్కను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు.

మంత్రి సీతక్క ప్రసంగాన్ని ప్రశంసిస్తూ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మహిళా సాధికారత సీతక్క స్వరంలో ప్రతిధ్వనించిందని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక పరిపుష్టి దిశలో భారత ప్రభుత్వం అమలు చేస్తున్న స్కీంను వివరించారు.

ఈ సమావేశం రాష్ట్ర, కేంద్ర సమన్వయానికి నూతన దిశను చూపించిందని, మహిళా ఆధారిత అభివృద్ధి మోడల్‌తో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని సదస్సులో పలువురు అభిప్రాయపడ్డారు. మంత్రి సీతక్క నాయకత్వంలో మహిళా సాధికారతను మరింత వేగవంతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

**కేంద్ర మంత్రికి పలు విజ్ఞప్తులు చేసిన మంత్రి సీతక్క**

సదస్సు వేదికపై కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గారికి మంత్రి సీతక్క పలు వినతిపత్రాలను సమర్పించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తైన నేపథ్యంలో, 15వ ఆర్థిక సంఘం నిధులను తక్షణమే విడుదల చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అలాగే మహిళా స్వయం సహాయక సంఘాలు స్థాపిస్తున్న సోలార్ ప్లాంట్లకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీల గడువును రాబోయే ఆర్థిక సంవత్సరాల వరకు పొడిగించాలని కోరారు. ఈ అంశాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం, తెలంగాణ చేనేత కార్మికులు నేసిన శాలువాలతో కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులను మంత్రి సీతక్క సత్కరించారు. మహిళా స్వయం సహాయక సంఘాలు రూపొందించిన గిఫ్ట్ ప్యాకులను వారికి అందజేశారు. మహిళా సంఘాల నైపుణ్యాన్ని ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు అభినందించారు.

## యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(ఫిబ్రవరి21):::**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 23వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధా విధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు..



## గీత కార్మికుడి ప్రమాద ఘటన పై ఎక్సైజ్ శాఖ అధికారుల నివేదిక


**బోనకల్,ఫిబ్రవరి21,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని ఆల్లపాడు గ్రామానికి చెందిన మరీదు మంగయ్య(వెంకటేశ్వర్లు) గీత కార్మికుడిగా జీవనం సాగిస్తున్నాడు,గురువారం సాయంత్రం సుమారు 8 గంటల సమయంలో కల్లు తీసేందుకుగా వెళ్ళగా ప్రమాదవశాత్తు మోకుజారి కింద పడిపోయి ఒక చేయి పూర్తిగా విరిగిపోయి,తల పైన ముఖం పైన బలమైన గాయాలు కావడం జరిగింది.ప్రమాదం జరగడంతో తోటి గీత కార్మికులు హుటాహుటిన ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించడం జరిగింది,మంగయ్య కుమారుడి ఫిర్యాదు మేరకు శనివారం మధిర ఎక్సైజ్ ఎస్సై సి జనార్దన్ రెడ్డి బృందంతో వచ్చి ప్రమాదం జరిగిన స్థలాన్ని ప్రమాదం జరిగిన వివరాలను బాధితులతో పాటు,గ్రామస్తులు దగ్గర్నుంచి సేకరించి నివేదికను తయారు చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ నియోజకవర్గ డైరెక్టర్ కందుల పాపారావు వార్డ్ మెంబర్ మరీదు బరకయ్య,మరీదు ప్రసాద్,కందుల శ్రీను,బండి అచ్చయ్య,కందుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్

**జనగామ ఫిబ్రవరి 21(డిడి 9 వార్త )**

పాల్గొన్న బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు గారు జనగామ జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ గారి అధ్యక్షతన జరిగిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్2026 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే NVSS ప్రభాకర్ గారు పాల్గొనగా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు KVLN రెడ్డి (రాజు), రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్,ప్రశిక్షణ కార్యక్రమ కన్వీనర్ బల్ల శ్రీనివాస్,పార్లమెంట్ కో కన్వీనర్ ఇనుగాల యుగెందర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ గార్లతో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న)గారు మరియు జిల్లా పరిధి లోని రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు ,జిల్లా కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఏజెన్సీలో టెన్షన్_ _ _ టెన్షన్

- **అడవుల్లో భారీగా పోలీసు బలగాల మోహరింపు**
- **మావోయిస్టు అగ్రనేతల కోసం జల్లెడ**
- **కర్రెగుట్ట చుట్టూ చెక్‌పోస్టులు**
- **మేడారం అడవుల్లో ముమ్మరంగా కూంబింగ్**
- **బైనాక్యులర్‌లతో సహాయంతో వెతుకులాట**
- **రంగంలోకి దిగిన గ్రేహౌండ్స్ బలగాలు అటవీ మార్గాల పై నిఘా**
- **హైవేలు వదిలి లోతట్టు అడవుల్లో గాలింపు**
- **చత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణకు కదలికలపై అనుమానం**
- **లొంగిపోతే పునరావాసం: పోలీసుల హెచ్చరిక–హామీ**

**ఏటూర్ నాగారం క్రైమ్, ఫిబ్రవరి 21,(డిడి9 వార్త)**

ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా అడవుల్లో మావోయిస్టు అగ్రనేతలు మకాం వేసినట్లు ఇంటెలిజెన్స్ సమాచారం అందడంతో పోలీసులు భారీగా మోహరించారు. ముఖ్యంగా ఏటూరునాగారం పరిధిలోని అటవీ ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కర్రెగుట్ట ప్రాంతంలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, గుట్టలపై పోలీసులు మకాం వేసి గాలింపు చర్యలు చేపట్టారు. బైనాక్యులర్‌ల సహాయంతో అడవుల్లో అనుమానాస్పద కదలికలను పరిశీలిస్తున్నారు. ఇదే సమయంలో మేడారం, నార్లాపురం, తాడ్వాయి మండల పరిధిలోని అటవీ ప్రాంతాలను జల్లెడ పడుతున్నారు.

**చత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ అడవులకా?**

మావోయిస్టు అగ్రనేతలు ఇటీవల ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్,సుక్మా జిల్లాలోని అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌ల తర్వాత సేఫ్‌జోన్ కోసం తెలంగాణ అటవీ ప్రాంతాలకు చేరుకున్నట్లు పోలీసులకు సమాచారం అందినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అడవుల్లో కూంబింగ్ చర్యలను ముమ్మరం చేశారు.

**మావోయిస్టు కీలక నేతలపై నిఘా**

ముఖ్యంగా మావోల కీలక నేతల కదలికలపై పోలీసులు నిఘా పెంచినట్లు సమాచారం. అడవుల్లో చెట్టు, పుట్ట, గుట్టలు, వాగులు అన్న తేడా లేకుండా బలగాలు విస్తృతంగా గాలిస్తున్నాయి.

**గ్రేహౌండ్స్ బలగాల మోహరింపు**

ప్రత్యేక దళమైన గ్రేహౌండ్స్ బలగాలను కూడా రంగంలోకి దింపారు. కాల్వపెల్లి, ప్రాజెక్టు నగర్, బయక్కపేట, కొత్తూరు, కామారం, భూపాలపల్లి, మహముత్తారం ప్రాంతాల అటవీ మార్గాలను పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. హైవే మార్గాలను వదిలి లోతట్టు అటవీ ప్రాంతాల్లో కాంబింగ్ కొనసాగిస్తున్నారు.

**లొంగిపోతే పునరావాసం**

మావోయిస్టులు లొంగిపోతే ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందని పోలీసులు పునరుద్ఘాటిస్తున్నారు. అనవసరంగా ప్రాణనష్టం జరగకుండా లొంగివస్తే ఆర్థిక సహాయం, పునరావాస పథకాలు అందిస్తామని అధికారులు తెలిపారు.

**ఏజెన్సీ ప్రజల్లో ఆందోళన**


అడవుల్లో భారీగా పోలీసు బలగాలు మోహరించడంతో స్థానిక గ్రామాల్లో ఆందోళన నెలకొంది. ఎప్పుడు ఏమి జరుగుతుందో అన్న అనిశ్చితి నెలకొన్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. మేడారం పరిసర అటవీ ప్రాంతాల్లో టెన్షన్ వాతావరణం కొనసాగుతోంది.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన సర్పంచుల శిక్షణ తరగతులు

- **నూతన సర్పంచులకు సర్టిఫికెట్లు అందజేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పటేల్.**

**అశ్వరావుపేట: ఫిబ్రవరి 21( డిడి 9 వార్త )**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 8 మండలాల లో నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం నిర్వహించిన శిక్షణ తరగతులు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పరిపాలన, నిధుల సమర్థ వినియోగం, ప్రభుత్వ పథకాల అమలు, పారదర్శకత మరియు ప్రజలకు మెరుగైన సేవలందించే విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. శిక్షణ ముగింపు సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కలెక్టర్ జితేష్ వి. పటేల్ సర్పంచులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం సర్పంచులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పారదర్శక పాలన అందించాలని సూచించారు. శిక్షణ ద్వారా పరిపాలనా అంశాలపై స్పష్టత వచ్చిందని, ఈ శిక్షణ తరగతులులో అశ్వరావుపేట మండలం గాండ్ల గూడెం సర్పంచ్ మాలోత్. ఆలీ బాబు, మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేసి గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని సర్పంచులుకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు, నూతన సర్పంచ్ లు పాల్గొన్నారు




# పాలకుర్తిలో వెలగని వీధి దీపాలు

**పాలకుర్తి ఫిబ్రవరి 21(డిడి 9 వార్త)**

పాలకుర్తిలోని ప్రధాన రహదారిపై వీధి దీపాలు వెలగడం లేదు ముఖ్యంగా పాలకుర్తి నుంచి తిరుమలగిరి వెళ్లే మార్గంలో ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు పాలకుర్తి పట్టణం దాటాలంటే సుమారు కిలోమీటర్ల మీద ప్రయాణం చేయవలసింది ఉంటుంది ఈ ప్రధాన మార్గంలో కొన్ని రోజుల వీధి దీపాలు వెలగకపోవడంతో అంధాకారంగా నెలకొంది అధికారులకు ఎన్నిసార్లు విన్నపించినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు అని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని వీధి దీపాలు మరమ్మతులు చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు



# నారాయణపూర్ పాఠశాలలో సక్సెస్ ఫుల్ గా పి టీ ఎం యం

- **విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రుల ముందు ప్రదర్శన**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ఎంపియుపిఎస్ నారాయణపూర్ పాఠశా ల లో శనివారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. పీఎం శ్రీ ఎంపియుపిఎస్ నారాయణపూ ర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఓదెలు అధ్యక్షతన 30 మంది తల్లిదం డ్రులు వచ్చి సమావేశంలో పాల్గొనడం, పలు అంశాలపై చర్చించడం జరిగింది . ఈ సమావేశంలో పిల్లల అభివృద్ధిని తల్లిదండ్రుల సమక్షంలో ప్రత్యక్షంగా చూపించడం జరిగింది. తల్లిదండ్రులకు నమ్మకాన్ని కలిగించాలని ఉద్దేశంతో పూర్తిగా పిల్లల అభివృద్ధిని చూపించడం వచ్చే విద్యా సంవత్సరంలో సంఖ్యను పెంచాలని నేటి సమావేశం నిర్ణయాలు తీసుకోవడం జరిగింది . ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఓదెలు మాట్లా డుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని తెలిపారు. తమ పి ల్లలను పాఠశాలకు సకాలంలో వచ్చేలా చూడాలని పేర్కొన్నారు. ఈ సమావే శంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు



కమలాకర్, విజయ కుమారి, శ్రీనివాస్ నాయక్, అంజలి, ప్రవీణ్ రెడ్డి రేవతి తది తరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ల శిక్షణ కార్యక్రమం

- **అభివృద్ధి దిశగా కీలక అడుగు**

**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 21 ( డి డి 9 వార్త )**
డి పి ఆర్ సి భవనం ఖమ్మంలో నూతన సర్పంచ్ ల కోసం నిర్వహించిన ఐదు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం శనివారంతో విజయవంతంగా ముగిసింది. గ్రామ అభివృద్ధి, పారద ర్శక పాలన, పథకాల అమలు, వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పిం చేందుకు ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

చివర రోజు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అనుదీప్ దిరిశెట్టి ముఖ్య అతిథిగా హాజరై సర్పంచ్ ల సూచనలు సలహాలు అందించారు. గ్రామస్థాయిలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు సర్పంచ్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్ర భుత్వ పథకాల పారదర్శకంగా అమలు చేయాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు గ్రామ సభలను సమర్ధవంతంగా నిర్వ హించాలని సూచనలు చేసినారు.

ఈ ఐదు రోజుల శిక్షణలో గ్రామ పంచాయతీ చట్టాలు నిధుల వినియోగ విధానం అభివృద్ధి పనుల ప్రణాళిక స్వచ్ఛత కార్యక్రమాలు పర్యావరణ పరి రక్షణ డిజిటల్ రికార్డు నిర్వహణ అంటే అంశాలపై నిపుణులు వివరించారు. సర్పంచులు తమ గ్రామాల్లో ఎదురయ్య సమస్యలను చర్చించి పరిష్కార మార్గాలు తెలుసుకున్నారు. శిక్షణ అనంతరం జిల్లా కలెక్టర్ నూతన సర్పంచ్ లకు సర్టిఫికెట్ అందజేశారు ఈ కార్యక్రమం ద్వారా గ్రామపంచాయతీ సర్పంచ్ ల బాధ్యత భావం, పరిపా లన నైపుణ్యాలు మరింత పెరగని అధికారులు తెలిపారు. గ్రామ అభివృద్ధి పట్ల సర్పంచులు మరింత చైతన్యం తో ముందుకు సాగాలని,ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని అధికారులు ఆకాంక్షించారు. ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం గ్రామ పాలనలో నాణ్యతను పెంపొందించడంలో కీలకంగా నిలు స్తుందని అభిప్రాయపడ్డారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, అన్ని మండల అధికారులు పాల్గొన్నారు.





## నేటి గురుకులాల ప్రవేశ పరీక్షకు

# ఆప్లై చేసుకున్న విద్యార్థులు హాజరు కావాలి

- **టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ డిసిఓ డా. ఏ వెంకటేశం**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
నేటి గురుకులాల ప్రవేశ పరీక్షకు అప్లై చేసుకున్న విద్యార్థులందరూ హాజరుకావా లని టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ డి సి ఓ డాక్టర్ ఎ వెంకటేశ్వర్లు తెలిపారు.

ములుగు జిల్లా లోని సాంఘిక సంక్షేమ గిరిజన సంక్షేమ వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు జనరల్ గురుకులా లలో ఐదవ ఆరవ ఏడవ ఎనిమిదవ తొ మ్మిదవ తరగతిలో ప్రవేశములు కల్పిం చుటకై 22 ఫిబ్రవరి 2026 ఆదివారం రోజున అన్ని జిల్లాలలో ప్రవేశపరీక్ష నిర్వహించబడుతున్నది. ములుగు జిల్లా పరిధిలో జాకారం సాంఘిక సంక్షేమ గురుకులం, జనరల్ గురుకులం బండా రుపల్లి, ట్రైబల్ వెల్ఫేర్ ఇంచర్ల ,ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ ఏటూరు నాగారం, ట్రైబల్ వెల్ఫేర్ బాలికలు ఏటూరు నాగారం మొత్తం ఐదు కేంద్రాలలో దాదాపు 1654 మంది విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వ హించబడుతుంది. విద్యార్థులు తమ హాల్ టికెట్లను ఆన్లైన్ లో డౌన్లోడ్ చేసి పరీక్షకు హాజరు కావలసి ఉంటుంది. విద్యార్థు లకు కేటాయించిన పరీక్ష కేంద్రంలోనే పరీక్ష రాయవలసి ఉంటుంది. పరీక్ష సమయం ఫిబ్రవరి 22ఆదివారం రోజున ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబడును. ఐదవ తరగతి విద్యార్థులకు తెలుగు 20 మార్కులు ఆంగ్లము 25 మార్కులు గణితము 25 మార్కులు పరిసరాల విజ్ఞానం 20 మార్కులు మెంటల్ ఎబిలిటీ 10 మొత్తం 100 మార్కులకు ఆబ్జెక్టివ్ పద్ధతిలో సమాధానాలు రాయవలసి ఉంటుంది. సరైన సమాధానాన్ని ఓఎంఆర్



లో బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో బబుల్ చేయవలసి ఉంటుంది. ఉదయం 10:30 గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరు కున్నట్లయితే ప్రశాంతంగా పరీక్ష రాయ డానికి అవకాశం ఉంటుందని ప్రిన్సిపల్ తెలిపారు.



# బాధిత కుటుంబనికి అండగా SRR ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

- **రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారి ఆదేశాల మేరకు**

**పాలకుర్తి ఫిబ్రవరి 21(డిడి 9 వార్త)**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిర్మలాయాపల్లి గ్రామం బీఆర్ ఎస్ పార్టీ నాయకులు మేడ మారయ్య గారు ఇటీవల అనారో గ్యంతో మరణించగా ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 'SRR ఫౌండేషన్' ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసిన SRR ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు_పరుపటి శ్రీనివాస్ రెడ్డి గారు

ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన స్థానిక సర్పంచ్ బరిగేలా బాబు మాజీ సర్పంచ్ గజావెల్లి ప్రసాద్ పార్టీ ముఖ్య నాయకులు వశపాక మారయ్య, వశపాక కుమారస్వా మి, దొంతారాబోయిన యాదగిరి, గుడి మహేందర్ రెడ్డి, బక్క ఎల్ల య్య, దోకుడు సొమెందర్, చిన్న యాకయ్య, వాసపాక బాబు, విజయ్, రాజు* స్థానిక నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు




# రిటైర్డ్ ఉపాధ్యాయుడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత

**పాలకుర్తి ఫిబ్రవరి 21(డిడి 9 వార్త)**
పాలకుర్తి మండలం పెద్దతండ కే మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు డి మంజుల అధ్యక్ష వహించగా ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఉపాధ్యాయుల అసోసియేషన్ జనగామ జిల్లా జనరల్ సెక్రెటరీ ఇంద్రసేనారెడ్డి మరియు ఏపిపిసి చైర్మన్ అశ్విని వైస్ చైర్మన్ సునీత గారు హాజరయ్యారు ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు విద్యలో నాణ్యత కలిగి ఉంటారని నేటి విద్యార్థులె రేపటి సమాజానికి పట్టు కొమ్మలుగా ఉంటారని పేర్కొన్నారు అదేవిధంగా ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపించి విద్యను అందించాలని పిల్లలను విద్యా అందించడం తమ బాధ్యతగా తల్లిదండ్రులు భావించాలి అంతేకానీ భారంగా భావించకూడదు విద్య అందరికీ వెలుగునిస్తుందని విద్యతోనే వ్యక్తిగతంగానో సమాజంలోనూ గౌరవం లభిస్తుంది పేర్కొన్నారు అదే విధంగా 6000 రూపాయల విలువ గల బ్యాడ్జి బెల్టు స్టూడెంట్స్ కార్డులను విద్యార్థులకు అందించాడు ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనిల్ నవీన్ శేషగిరిరావు అంగన్వాడి టీచర్ సరోజన పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



# విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**బోనకల్,ఫీబ్రవరి21,(డీడీ9 వార్త):**

మధిర మండలం వంగవీడు గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్,ప్రశ్నించే గొంతుక న్యూస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ సిద్ధిపోగు ప్రసాద్ హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో వంశీ ఆర్ట్ కేర్ సెంటర్ విజయవాడ వారి సారథ్యంలో గుండెకు సంబంధించిన 2డి ఇకో పరీక్షలు టెక్నీషియన్ సత్య వర్ధన్ నిర్వహించారు. అలాగే రావెళ్ల కంటి ఆస్పటల్ విజయవాడ వారి సారథ్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అతి తక్కువ ధరలకు కళ్ళద్దాలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్ధిపోగు ప్రసాద్,మాజీ ఎంపీటీసీ సభ్యులు ఐలూరి జనార్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు,జంబూ ప్రశ్నించే గొంతుక న్యూస్ ఖమ్మం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఇరుగు పుల్లారావు,పంచాయతీ వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పై కేసు నమోదు

**బోనకల్,ఫిబ్రవరి21,(డిడి9 వార్త):**

మండల పరిధిలోని రాయన్న పేట గ్రామంలోని ఇసుక రేవు నుంచి అక్రమంగా ట్రాక్టరు ద్వారా రవాణా చేస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం తెలుసుకున్న పోలీసులు సదర్ ట్రాక్టర్ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు,ఆక్రమ రవాణా చేస్తు పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్ ఇంజన్ యజమాని ఎదుల్ల గోపీ, ట్రక్కు యజమాని మందా సురేష్ కుమార్ అలియాస్ రాయల సురేందర్ పాటు డ్రైవర్ కిలారు వెంకట కృష్ణ పై పిడీ పీపీ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై పొదిలి వెంకన్న తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మారుమూల గ్రామంలో ఆరోగ్య శుభారంభం

- **ఉచిత మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించిన సర్పంచ్ బానోత్ నిర్మల వెంకన్న**

**గోవిందరావుపేట, ఫిబ్రవరి 21 (డిడి 9 వార్త)**

శనివారం,మండలం లోని గాంధీనగర్ గ్రామంలో ఆరోగ్య సేవల పట్ల గ్రామపంచాయతీ చిత్తశుద్ధి మరోసారి ప్రతిఫలించింది. గాంధీనగర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఇషా కేర్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఘనంగా నిర్వహించారు. ఈ క్యాంపును గాంధీనగర్ గ్రామ సర్పంచ్ బానోత్ నిర్మల వెంకన్న ప్రారంభించారు.

క్యాంపు ప్రారంభోత్సవం సందర్భంగా సర్పంచ్ నిర్మల వెంకన్న మాట్లాడుతూ, “మారుమూల గ్రామాల్లో నివసించే ప్రజలకు సమయానికి వైద్య సేవలు అందడం ఎంతో అవసరం. ఈ దిశగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు సేవలు అందిస్తున్న ఇషా కేర్ హాస్పిటల్ యాజమాన్యం, వైద్య సిబ్బందికి గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం” అని అన్నారు.

ఈ మెగా క్యాంపులో సుమారు 160 మంది రోగులను వైద్యులు పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. రక్తపోటు, షుగర్, సాధారణ జ్వరాలు, చర్మ సంబంధిత సమస్యలు వంటి అనేక వ్యాధులపై పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు ఇచ్చారు. గ్రామ ప్రజలు



పెద్ద ఎత్తున హాజరై క్యాంపును సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వల్లపు మహేష్, వార్డు సభ్యులు తేజవత్ హుని, లకావత్ ఈర్య, కూరాకుల సురేష్, మాలోత్ శంకర్, గ్రామ కార్యదర్శి భారతి, ఇషా కేర్ హాస్పిటల్ డాక్టర్ ప్రేమ్ సింగ్ వేణు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందడంతో గాంధీనగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆరోగ్య సేవల విస్తరణలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు మరింత కొనసాగాలని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పాయం..

- **తమ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించిన ఆశా వర్కర్లు.**
- **సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ.**

**మణుగూరు. ఫిబ్రవరి 21 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలంలోని శివలింగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం నాడు సందర్శించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆశా వర్కర్లతో సమావేశమై వారి సమస్యలను తెలుసు



కున్నారు. ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే వారి సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. శివలింగాపురం ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC) ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

నియోజకవర్గంలోని ఆశా వర్కర్లు ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తున్నారని కొనియాడుతూ, వారి సేవలను ప్రశంసిస్తూ ఎమ్మెల్యే అభినందించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు,శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా,సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, పోలమూరి రాజు, సామ శ్రీనివాస్ రెడ్డి,ఎస్ గణేశ్ రెడ్డి,పాతూరి వెంకన్న,రామ్ రెడ్డి, జీవి, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఐతనబోయిన సతీష్ , యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిరియాల చైతన్య నాయుడు, హరికృష్ణ, జగన్, నిరుడు రాంబాబు, జీవరత్నం ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# జనగామ క్రైస్తవ సంఘాల బాప్టిస్టు పొలసమాజం & జనగామ ఫీల్డ్ ప్రాపర్టీ ప్రొటెక్షన్ కమిటీ

జనగామ పట్టణంలోని మిషన్ ట్రస్ట్ ఆస్తులకు సంబంధించిన గంభీరమైన అక్రమాలు మరియు హైకోర్టు ఉత్తర్వుల ఉల్లంఘనపై మేము ఈ రోజు ప్రజలకు, మీడియాకు మరియు సంబంధిత అధికారులకు తెలియజేస్తున్నాము.

**హైకోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన**

మద్రాస్ హైకోర్టులో నడిచిన C.S. No. 124 of 1994 కేసులో 19122024 తేదీన వెలువడిన తీర్పు ప్రకారం:

Property Association of Baptist Churches (PABC) ట్రస్టీ హోదా నుండి తొలగించబడింది. ట్రస్ట్ ఆస్తులను విక్రయించడం/బదిలీ చేయడం నిషేధించబడింది. రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ సుదంధిరం గారిని అడ్మినిస్ట్రేటర్‌గా నియమించారు. అయితే, పై ఉత్తర్వులు అమలులో ఉన్నప్పటికీ, జంగావన్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నం. 241/2014 (మరియు సంబంధిత పత్రాలు) నమోదు చేయడం జరిగింది. ఇది హైకోర్టు ఉత్తర్వులకు విరుద్ధమైన చర్య. ప్రెస్టన్ మరియు రతర్‌ఫోర్డ్ హాస్టల్ గోడల కూల్చివేత జనగామలోని ప్రెస్టన్ కంపౌండ్ గోడ మరియు రదర్‌ఫోర్డ్ హాస్టల్ వెనుకభాగ గోడను అక్రమంగా కూల్చివేసి, అనుమతి లేకుండా తలుపు ఏర్పాటు చేయడం తీవ్రంగా ఖండించబడుతోంది.

**ఈ అక్రమ చర్యలకు:**

బక్క లక్ష్మణ్ మరియు తిప్పరపు ఆనంద్ వరి వెనుక తుమ్మ జగన్ మోహన్ హస్తం పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. ఈ చర్యల వెనుక తుమ్మ జగన్మోహన్ ప్రోత్సాహం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు చట్టపరమైన నేరాలు ఈ చర్యలు క్రింది భారతీయ శిక్షాస్మృతి (IPC) సెక్షన్లకు లోబడి నేరాలుగా పరిగణించబడతాయి:



సెక్షన్ 166 - ప్రభుత్వ ఉద్యోగి చట్టాన్ని ఉల్లంఘించడం

సెక్షన్ 167 - తప్పు పత్రాలు తయారు చేయడం

సెక్షన్ 409 - ట్రస్ట్ ఆస్తి దుర్వినియోగం

సెక్షన్ 420 - మోసం

సెక్షన్ 120B - కుట్ర

సెక్షన్ 468/471 - నకిలీ పత్రాల వినియోగం ఐక్యంగా పోరాటానికి పిలుపు జనగామ, నల్గొండ, హైదరాబాద్, సూర్యాపేట, హన్మకొండ ప్రాంతాలకు చెందిన డెక్కన్ అసోసియేషన్ సభ్యులు, 30 మంది బాప్టిస్టు పాస్టర్లు మరియు జంగావన్ ప్రాపర్టీ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు ఈ అక్రమాలపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ ఆస్తులను రక్షించేందుకు ఇది ఐక్యత కోసం ప్రారంభమైన ఉద్యమం. "న్యాయం సాధించేవరకు మా పోరాటం కొనసాగుతుంది." మిషన్ ఆస్తుల రక్షణ కోసం అందరం ఒక్కటిగా నిలుద్దాం. వారి తరపున జనగామ క్రైస్తవ సంఘాల బాప్టిస్టు పొలసమాజం జనగామ ఫీల్డ్ ప్రాపర్టీ ప్రొటెక్షన్ కమిటీ కార్యక్రమంలో పోలా సమాజాల బాప్టిస్ట్ పాస్టర్స్, జనగామ ఫీల్డ్ ప్రాపర్టీ ప్రొటెక్షన్ కమిటీ మరియు అన్రు హ్పురా సెంటనరీ బాప్టిస్ట్ చర్చి కమిటీ మరియు ఎల్డర్స్ పాలుగోన్నారు.

# పోలీస్ క్రీడల ముగింపు ఉత్సవం క్రీడాస్ఫూర్తికి నీరాజనం

- **ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్‌ఏటీజీ వీసీ,ఎండీ డా ఎ సోనీబాలదేవి**
- **క్రీడా స్ఫూర్తికి నిదర్శనం: సీపీ డాక్టర్ ఎం.రమేష్**
- **33 జిల్లాల నుండి 2,532 మంది క్రీడాకారులు..**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(ఫిబ్రవరి21):::**

పోలీసు సిబ్బందిలో నూతనోత్సాహాన్ని నింపుతూ క్రమశిక్షణకు నిలువుటద్దంగా నిలిచిన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2026 ఘనంగా ముగిసింది.గడిచిన కొద్దిరోజులుగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ గ్రౌండ్స్‌లో హోరాహోరీగా సాగిన ఈ క్రీడోత్సవాలు,వందలాది మంది క్రీడాకారుల భాగస్వామ్యంతో వైభవంగా ముగిశాయి. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ స్‌ఏటీజీ వైస్ చైర్‌పర్సన్ & మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎ. సోనిబాలా దేవి,సంజయ్ కుమార్ జైన్,ఏడిజిపి తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ బెటాలియన్లు ముందుగా గౌరవ వందనం స్వీకరించారు. టగ్ ఆఫ్ వార్ మహిళల విభాగంలో పోటీలు అత్యంత ఉత్సాహంగా హోరాహోరీగా సాగాయి మల్కాజ్ గిరి, హైదరాబాద్ కమిషనరేట్ మధ్య జరిగిన ఉత్కంఠభరిత పోరులో మల్కాజ్గిరి జట్టు ప్రథమ స్థానాన్నికైవసం చేసుకోగా, హైదరాబాద్ జట్టు ద్వితీయ స్థానంలో,సైబరాబాద్ జట్టు తృతీయ స్థానంలో నిలిచాయి. అలాగే, పురుషుల విభాగంలో TGSPI మరియు TGSP II జట్ల మధ్య జరిగిన పోటీలో TGSPI విజేతగా నిలిచింది. పోలీసు సేవలు ఆదర్శనీయం: శాట్స్ వైస్ ఛైర్మన్, ఎండీ డా. ఎ. సోనిబాలా దేవి "పోలీసు కుటుంబం నుండి వచ్చినందుకు నేను ఎంతో గర్విస్తున్నాను.సమాజం సురక్షితంగా ఉండటం కోసం పోలీసులు పడే శ్రమను నేను దగ్గర నుండి చూశాను. పౌరుల క్షేమం కోసం నిరంతరం పని చేస్తూ,క్రమశిక్షణ మరియు బాధ్యతతో వ్యవహరించే పోలీసు దళానికి నా సెల్యూట్.మనస్సాక్షిని అనుసరించి సేవ చేస్తున్న ప్రతి ఒక్కరికీనా శుభాకాంక్షలు. సమాజ భద్రతలో పోలీసుల సేవలు ఆదర్శవంతమైనవని కొనియాడారు. వృత్తిరిత్యా ఉండే ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు అద్భుతమైన సాధనాలు.ఇవి శారీరక దృఢత్వాన్ని మాత్రమే కాకుండా మానసిక స్థైర్యాన్ని,నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. తెలంగాణ పోలీసులు జాతీయ స్థాయి పోటీల్లో మరిన్ని పతకాలు సాధించి రాష్ట్ర కీర్తిని చాటాలి" అని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజేతలకు ఆమె పతకాలు, ట్రోఫీలను అందజేశారు. క్రీడా స్ఫూర్తికి నిదర్శనం: సీపీ డాక్టర్ ఎం. రమేష్

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా అత్యంత ఉత్సాహభరితంగా సాగిన ఈ క్రీడలు మనందరిలో చెరగని జ్ఞాపకాలను మిగిల్చాయని కొనియాడారు. తాను స్వయంగా కొన్ని పోటీలను వీక్షించానని, క్రీడాకారులు ప్రదర్శించిన అద్భుతమైన పోటీ తత్వం, గెలుపోటములను సమానంగా స్వీకరించే క్రీడా స్ఫూర్తి మరియు తోటి సోదర భావం తనను ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలుపుతూనే, పట్టుదలతో ఆడి తమ ప్రతిభను చాటిన ప్రతి ఒక్క పార్టిసిపెంట్‌కు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి 2,532 మంది క్రీడాకారులు పాల్గొనడం ఈ స్పోర్ట్స్ మీట్ విజయానికి నిదర్శనమని సీపీ పేర్కొన్నారు. ఇందులో 300 మంది మహిళా క్రీడాకారులు ఉండటం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. అన్ని జిల్లాలు, కమిషనరేట్లు, స్పెషల్ ఫోర్సెస్ నుంచి క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొనడం వల్ల సిబ్బంది ఆరోగ్యం, ఫిట్‌నెస్ మరియు పరస్పర సహకార భావం పెరుగుతాయని, ఇటువంటి క్రీడలు పోలీస్ శాఖలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన వివరించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ మీట్ నిర్వహణలో కృషి చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

ఈ క్రీడా మహోత్సవం విజయవంతం కావడానికి ముందుండి నడిపించిన స్పోర్ట్స్ ఐజీ డా. గజరావు భూపాల్ గారికి, తెలంగాణ డీజీపీ కార్యాలయ సిబ్బందికి సీపీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమ రూపకర్తలు సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, అడిషనల్ డీసీపీ షమీర్, సమన్వయకర్తలుగా వ్యవహరించిన డీసీపీలు, ఏసీపీల కృషిని అభినందించారు. ముఖ్యంగా ఈ ఈవెంట్‌ను బ్రహ్మాండంగా తీర్చిదిద్దిన ఈవెంట్ మేనేజర్లకు, చివరి నిమిషంలో కూడా ఎటువంటి లోటు రాకుండా మెమెంటోలు, పతకాలు, ఇతర ఏర్పాట్లను అద్భుతంగా సమకూర్చిన కళాధర్‌కి తన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. "జై హింద్.. జై తెలంగాణ.. జై పోలీస్!" అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.

జాతీయ స్థాయికి బాటలు: పీ & ఎల్, స్పోర్ట్స్ ఐజీ గజరావు భూపాల్

ముగింపు ప్రసంగంలో స్పోర్ట్స్ ఐజీ డా. గజరావు భూపాల్ మాట్లాడుతూ.. పోలీస్ సిబ్బందిలో ఆరోగ్యం పట్ల అవగాహన్, క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడమే ఈ క్రీడోత్సవాల ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ పోటీల్లో కనబరిచిన ప్రతిభ ద్వారా తెలంగాణ పోలీసులు జాతీయ వేదికలపై సత్తా చాటగలరనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో జోగులాంబ, చార్మినార్, యాదాద్రి, బాసర, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి, కాళేశ్వరం జోన్లు, హైదరాబాద్, సైబరాబాద్, వరంగల్, మల్కాజిగిరి కమిషనరేట్లు, TGSPI, TGSPII, ఈగిల్ ఫోర్స్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఇంటెలిజెన్స్, సీఐడీ, ఐటీ & కమ్యూనికేషన్, మినిస్టీరియల్ స్టాఫ్ మరియు TGPA విభాగాలు పాల్గొన్నాయన్నారు.

**వెల్నెస్ ఎక్స్ పోకు విశేష స్పందన..**

క్రీడలతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'పోలీస్ వెల్ఫేర్ అండ్ వెల్నెస్ ఎక్స్‌పో' సందర్శకులను విశేషంగా ఆకట్టుకుందన్నారు. పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై అవగాహన కల్పించేలా ఏర్పాటు చేసిన న్యూట్రిషన్, టెక్నాలజీ, స్పోర్ట్స్ ఎక్విప్‌మెంట్ స్టాళ్లను సిబ్బంది సద్వినియోగం చేసుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఎక్స్ పో నిర్వాహకులకు మెమెంటోలు అందజేశారు.

విజేతలకు శాట్స్ వైస్ ఛైర్మన్, ఎండీ డా. ఎ. సోనిబాలా దేవి, బాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ బహుమతులు అందజేశారు.

**కన్నుల పండువగా రిట్రీట్..**

ముగింపు వేడుకల్లో భాగంగా నిర్వహించిన రిట్రీట్ సెరిమనీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గోల్కొండ ఆర్మీ రెజిమెంట్ పైప్ బ్యాండ్ అందించిన మధుర స్వరాలు క్రీడాకారుల్లో జోష్ నింపాయి. రాష్ట్ర పోలీస్ జెండాను గౌరవపూర్వకంగా ముఖ్య అతిథికి అందజేశారు. అనంతరం ఆ జెండాను స్పోర్ట్స్ ఐజీకి అప్పగించారు. "హిప్ హిప్ హుర్రే" నినాదాలు,ఆకాశంలో మెరిసిన బాణసంచా వెలుగుల మధ్య క్రీడోత్సవాలు పరిసమాప్తమయ్యాయి.

ఈ కార్యక్రమంలో సంజయ్ కుమార్ జైన్, ఏడిజిపి తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ బెటాలియన్లు,డాక్టర్ గజరావు భూపాల్, ఐజీ, పీ& ఎల్, స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్; సైబరాబాద్ డిసిపిలు కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి., శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, డబ్ల్యూ అండ్ సీఎస్ డబ్ల్యూ డీసీపీ సృజన కరణం, సైబరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సైబర్ క్రైమ్స్ డీసీపీ సాయి మనోహర్, డీసీపీ ట్రాఫిక్ రంజన్ రతన్ కుమార్, ట్రాఫిక్ డీసీపీ ట్రాఫిక్II ఎస్. శేషాద్రిని రెడ్డి,ఎన్ పెద్దబాబు 15 వ బెటాలియన్ కమాండెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..








## జనగామకు గర్వకారణం – అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌గా పుల్ల సాయి చరణ్

**జనగామ ఫిబ్రవరి 21 (డిడి 9వార్త ) బ్యూరో**

సూర్యాపేట జిల్లాలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌గా పుల్ల సాయి చరణ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సహచరులు, స్నేహితులు ఆయనను SM లో అభినందనలు తెలియజేశారు సహచర అధికారులు శాలువ కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. తన నియామకంతో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని, కార్మిక చట్టాల అమలు కచ్చితంగా జరుగేలా కృషి చేస్తానని పుల్ల సాయి చరణ్ తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కార్మికుడికి చేరేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలుపుతూ, ఆయన సేవలు సూర్యాపేట జిల్లాకు మరింత ఉపయోగపడాలని ఆకాంక్షించారు.



## ఘనంగా ఆక్స్ఫర్డ్ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**హైదరాబాద్,ఫెబ్రవరి 21,(డిడి9 వార్త)**

ఆక్స్ఫర్డ్ హై స్కూల్ ఆధ్వర్యంలో 2026 వార్షికోత్సవ వేడుకలు ఆర్‌సీ పురం శ్రీ బాలాజీ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభ, సాధనలు, సృజనాత్మకతను ప్రతిబింబించేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

వేదికపై విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, నాటికలు అందరినీ అలరించాయి. కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు, విద్యార్థులు ఎంతో ఆనందంగా కార్యక్రమాన్ని ఆస్వాదించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగదీశ్వర్ రెడ్డి హాజరయ్యారు. అలాగే ఇక్రిశాట్ శాస్త్రవేత్త శోభన్ బాబు కూడా కార్యక్రమానికి విచ్చేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఛైర్మన్ నాగిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.

ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి.



# తాయో సీడ్స్ TS541 రైతు ప్రదర్శన క్షేత్రం సందర్శన

**మంగపేట, ఫిబ్రవరి 21 డీడీ9 వార్త**

మండలంలోని కొత్త మల్లూరు గ్రామానికి చెందిన రైతు కుంచనపల్లి అశోక్ సాగుచేసిన Tayo Seeds సంస్థకు చెందిన TS541 హైబ్రిడ్ మిరప పంటను శుక్రవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ కార్యక్రమానికి సంస్థ ప్రతినిధి TSM చెన్న శ్రీధర్ మరియు డిస్ట్రిబ్యూటర్ Chandana Seeds రాయల చంద్రశేఖర్ ఆధ్వర్యం వహించారు.

చుట్టుపక్కల సుమారు 15 గ్రామాల నుంచి దాదాపు 150 మంది రైతులు ఈ ప్రదర్శన క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా TSM చెన్న శ్రీధర్ మాట్లాడుతూ, తాయో సీడ్స్ సంస్థ ఎల్లప్పుడూ రైతులకు లాభదాయకమైన, అధిక దిగుబడి ఇచ్చే విత్తనాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు.

TS541 మిరప రకం చెట్టు ఎదుగుదల బలంగా ఉండి, కొమ్మ చివర నుంచి కాండం వరకు సమానంగా కాయలు కాస్తాయని, కాయలు మంచి పొడవు, ఆకర్షణీయమైన ఎరుపు రంగుతో మార్కెట్లో మంచి ధర సాధిస్తాయని వివరించారు. ఈ రకం తెగుళ్లను తట్టుకునే శక్తి కలిగి ఉండడంతో పాటు తాలు శాతం తక్కువగా ఉంటుందని తెలిపారు. మిరప పంటలో తీసుకోవాల్సిన ముఖ్యమైన మెలకువలు, పోషకాలు, రోగనిరోధక చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు.

అనంతరం రైతు కుంచనపల్లి అశోక్‌ను రైతుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లూరు గ్రామానికి చెందిన సుమారు 50 మంది రైతులు పాల్గొన్నారు.

# చుంచుపల్లి పీ.హెచ్.సి దుస్థితిపై వైద్యాధికారి వివరణ..

**ఫిబ్రవరి 21 ,మంగపేట,(డిడి9 వార్త ):**

శనివారం రోజున డిడి9 వార్తా పత్రికలో వెలువడిన చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దుస్థితి అనే వార్తకు చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యమున శనివారం స్పందించారు.డిడి9 వార్త ప్రతినిధితో మాట్లాడుతూ ఆస్పత్రి పరిసరాలలో గడ్డి, చెత్త చెదారం పేరుకుపోయిన విషయాన్ని పలుమార్లు గ్రామపంచాయతీ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సరైన స్పందన లభించలేదని తెలిపారు. అయినప్పటికీ తమ సిబ్బందితో కలిసి ఆసుపత్రి పరిసరాలను వీలైనంతవరకు పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి వస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇలాంటివి భవిష్యత్తులో పునరావతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని, ఆసుపత్రి పరిశుభ్రతను మరింత మెరుగుపరుస్తామని, ఆమె హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రజలకు వైద్య పరంగా, పరిశుభ్రతపరంగా భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని ఆమె తెలిపారు.

# ప్రైవేట్ నర్సింగ్ హోంలపై డీఎంహెచ్ఓ తనిఖీలు... లోపాలపై కఠిన హెచ్చరికలు






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 21 (డిడి9 వార్త):**

జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణపై కట్టుదిట్టమైన చర్యలకు శ్రీకారం చుడుతూ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. తుకారం రాథోడ్ బూర్గంపాడు మరియు భద్రాచలం పట్టణాల్లోని పలు ప్రైవేట్ నర్సింగ్ హోంలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆయా ఆసుపత్రుల నిర్వహణాధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రుల్లో అర్హత కలిగిన పరామెడికల్ సిబ్బంది, నర్సింగ్ అధికారులు మరియు నమోదు కలిగిన వైద్యులను తప్పనిసరిగా నియమించాలని సూచించారు. లోపాలు గుర్తించిన పక్షంలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

పేద రోగులకు మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని, ప్రతి ఆసుపత్రి ముందు ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా చికిత్సల ధరల పట్టిక, విధుల్లో ఉన్న వైద్యుల పేర్ల పట్టిక, అందించే సేవల వివరాలను ప్రదర్శించాలని ఆదేశించారు.

అదేవిధంగా డీఎంహెచ్ఓ పాల్వంచ నగరం కాలనీలోని షేక్ రంజాన్ అలీ నిర్వహిస్తున్న పీఎంపీ ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌ను తనిఖీ చేశారు. తనిఖీలో అర్హతలేని వ్యక్తి క్లినిక్ నిర్వహించడం, ఇంజెక్షన్లు మరియు వైద్య ప్రకటన బ్రోచర్లు కలిగి ఉండడం, రోగుల కోసం చెక్క పడకలు ఏర్పాటు చేయడం, బీపీ యంత్రం మరియు స్టెతస్కోప్ వినియోగంలో ఉండటం వంటి లోపాలు గుర్తించారు. దీంతో సంబంధిత వ్యక్తికి నోటీసు జారీ చేసి ఆరు రోజులలో వివరణ సమర్పించాలని ఆదేశించారు.

తదుపరి డీఎంహెచ్ఓ ఎంపీ బంజారా ఉప కేంద్రాన్ని సందర్శించి రికార్డులు, ఐఈసీ మెటీరియల్స్ మరియు ఆశా కార్యకర్తల "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమ సర్వే ఫార్ములను పరిశీలించారు. ఆశా కార్యకర్త శ్రీమతి రాధ సేవలను అభినందిస్తూ, అన్ని ఆశాలు నిర్దేశిత సర్వే ఫార్మాట్‌ను తప్పనిసరిగా నిర్వహించి ప్రతి నెల నివేదికలు సమర్పించాలని సూచించారు.

ఇటీవల నిర్వహించిన ఏఎన్ఎం ధనలక్ష్మి పదవీ విరమణ కార్యక్రమంలో కూడా డీఎంహెచ్ఓ పాల్గొని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఉప జిల్లా వైద్య అధికారి డా. శ్రీధర్, భద్రాచలం (గిరిజన) ఉప జిల్లా వైద్య అధికారి డా. సైదులు, నర్సాపురం వైద్య అధికారులు, డీపీఎంఓ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



